నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం | అక్టోబర్ 10, 2023 | www.navatelangana.com

రెచ్చగొట్టొద్దు రెచ్చిపోవద్దు : కుచుకుల్ల రాజేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అపజస్వామ్య పద్ధతిలో మాట్లాది మీరు రెచ్చిపోవద్దు మమ్ములను రెచ్చగొట్టొద్దు. మా సహనాన్ని పిరికితనంగా చూస్తే వీర సైనికుల్లా అధికార పార్టీ భరతం పడతారని కాంగ్రెస్ నాయకులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మర్రి జనార్ధన్ రెడ్డి పదేళ్ల అభివృద్ధిపై చేస్తున్న పాదయాత్ర సందర్భంగా ప్రజలపై దాడులు చేయించడం ప్రజాస్వామికమన్నారు. ఆయన గ్రామాలలో తిరుగుతుంటే ఇచ్చిన వాగ్దానాలను మరిచిన నాయకులను నిలదీయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. సంస్కారవంతంగా మాట్లాడి ఎమ్మెల్యే తన గౌరవాన్ని పెంచుకోవాలని సూచించారు. పోలీసులు లేకుండా నియోజకవర్గంలో ఎమ్మెల్యే తిరిగితే తనకున్న గౌరవము ఏ పాటి దో తెలుస్తుందన్నారు. ప్రజలలో వస్తున్న ఆదరణ చూస్తే శత ప్రయత్నాలు చేసిన ఓడిపోవడం ఖాయమన్నారు. గుడ్ మార్నింగ్ వాకింగ్లో ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోవడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో శ్రీనివాసులు కృష్టారెడ్డి కోడిదల రాము తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ కరాటే పోటీల్లో జైనల్లీపూర్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ లో జరిగిన ఆల్ స్టైల్ ఓపెన్ కరాటే పోటీల్లో మండలంలోని జైనల్లీపూర్ గ్రామానికి చెందిన జీకే షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ బి.శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ పోటీల్లో కటా లో ఏ.యశస్విని, వెపన్ విభాగంలో బి.చంద్రకాంత్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా దీక్షిత్, స్వాతి, లక్ష్మి, శివ కుమార్, సిద్ధార్థ, రాకేష్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు, లాస్య, శివాని, కే. శివకుమార్, చరణ్, జ్ఞానప్రియ, యోగి, లోకేశ్, అరుణ్, చెర్రీ, ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకాలు , పవిత్ర,పల్లవి, మహేశ్వరి కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం మాజీ సర్పంచ్ నరసింహులు, జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే చీఫ్ జి. క్రిష్ణయ్య అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

మోగిన నగారా

నవంబర్ 3న నోటిఫికేషన్

- 30న పోలింగ్ ,3న ఫలితాలు
- ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 32,79,332 మంది



సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు భారత ఎన్నికల సంఘం అధికారులు ఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్లు, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కాగా, గత నెల రోజులుగా ఐదు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న సీఈసీ.. ఈ రోజు ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో రాజకీయ పార్టీలు ఎన్నికల శంఖారావం పూరిస్తున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలే అత్యంత కీలకంగా అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష పార్టీలు జయాప జయాలపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ నుంది. ఎన్నికలు జరిగే స్థానాలకు నామినేషన్ వేయడానికి నవంబర్ చివరి తేదీగా నిర్ణయించారు. నవంబర్ 13న సక్రమంగా ఉన్నాయా లేదో పరిశీలిస్తారు. ఎన్నికల్లో నామినేషన్ వేసిన వారు ఈనెల 15న ఉపసంహరించుకోవచ్చు. పోలింగ్ 30న ఉంటుంది. ఎన్నికలు సజావుగా జరిగే ఎలాంటి వివాదాలు రాకుంటే మూడున ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజక వర్గాలున్నాయి. షాద్‌నగర్ ,జడ్చర్ల ,మహబూబ్‌నగర్ ,దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, వనపర్తి ,అలంపూర్, గద్వాల ,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ ,అచ్చంపేట, కల్వకుర్తి ,కొడంగల్ నియోజకవర్గాలున్నాయి. వీటి పరిధిలో 32,79,332 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఇందులో 16,42,208 మంది కాగా స్త్రీలు 16,40,184 మంది కాగా ఇతరులు 84 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయ పార్టీలు ఎన్నికల శంఖారావానికి సిద్ధమవుతున్నాయి. జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ, బీఎస్పీ ,వామపక్ష పార్టీలైన సీపీఐ(ఎం), సీపీఐ, న్యూ డెమోక్రసీలున్నాయి.ఉమ్మడి జిల్లాలో వామపక్ష పార్టీలు మినహాయిస్తే మిగతావన్నీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనసేన,టీడీపీలు ఎన్నికల్లో పొత్తు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక కాంగ్రెస్, బీజేపి, బీఆర్ఎస్‌లు ఒంటరిగానే బరిలోకి దిగుతున్నాయి. బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించుకోగా కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తులో ఉన్నారు. బీఎస్పీ కొన్ని స్థానాల్లో ప్రకటించింది. బిజెపి సైతం పాక్షికంగానే తమ పేర్లను ప్రకటించారు.ఇప్పటికే అధికార పార్టీ కాంగ్రెస్ బిజెపిలో ప్రచార రత్నాన్ని సిద్ధం చేసుకున్నారు. ఎన్నికల్లో ఆయా పార్టీలు ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రచార రథం పై పొందుపరిచా రు. ఉమ్మడి జిల్లాలో ప్రచారంలో బిఆర్ఎస్ ముందు కూడా ఉండగా కాంగ్రెస్ సైతం ప్రజల ప్రసన్నం చేసుకోవడాని గ్రామాలను కలియ తిరుగుతున్నారు.

బీఆర్ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహమ్మదాబాద్



బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మార్మ్ముల గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని జూలపల్లి గ్రామంలో ఎంజి, ఎన్ఆంఈజీఎస్ నిధులతో రూటీ20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం యువతకు కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతనంగా ఏర్పాటు అయిన పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు పక్క భవనాల నిర్మాణానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించింది.అద్దె భవనాలు, శిథిలావస్థలో కొనసాగుతున్న పంచాయతీలకు పక్క భవనాలు మంజూరు చేసింది అని తెలిపారు.యువకులు తమకిష్టమైన క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ ,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, ఏఈ ముతిన్, నాయకులు గోపాల్ రెడ్డి,సలీం తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతే కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- రాజాపూర్

దళితుల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఎస్సీలను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ఆర్థికంగా వెనుకబడ్డారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దళిత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో ఏ దేశంలో కూడా కులాలు లేవని తెలిపారు. కుల కుల రహిత సమాజం నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శ్రమిస్తున్నారని అందులో భాగంగానే దళితుల ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే దళిత బంధు పథకం తెచ్చారని తెలిపారు. ఇది జీర్ణించుకోలేని కొన్ని రాజకీయ చేతులు దళిత బంధు పథకం పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసి సమాజంలో అసమానతలను రూపుమాపణమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని అన్నారు. దళితులందరూ టిఆర్ఎస్ పార్టీ వెంట ఉంటామని తీర్మానించడం ఆనందదాయకమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఖర్చు కోసం రాజాపూర్ మాజీ సర్పంచ్ హనుమ గళ్ళ లక్ష్మమ్మ 5000 ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామాలలో గ్రామ పంచాయతీల భవనం సీసీ రోడ్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎం ఎస్ఎంఎస్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి,, టిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి, సర్పంచ్ గారు మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితిఅధ్యక్షులు నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో అగ్రగామిగా తెలంగాణ

గండీడ్ : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనుల వలన గ్రామాలు సస్యశ్యామలం అయ్యాయని పరిగి ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ గ్రామాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.వలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చెందాయని,అనంతరం రుసుంపల్లి గ్రామంలో 8లక్షల సీసీ రోడ్ నిర్మాణం,చిన్నవార్వాల్ లో20 లక్షల గ్రామ పంచాయతీ భవనం భూమి పూజ,పెద్దవార్వాల్ లో ఫిషరీస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, లింగయపల్లి నుండి వెన్నచెడ్ బిటి రోడ్ శంకుస్థాపన, వెన్నచెడ్ 25 లక్షల ఎస్సీ కమ్యూనిటీ హాల్ మినీ ఫంక్షన్ హాల్, 75 లక్షల తువ్వగడ్డ తండా,కోటి 35 లక్షల పరుగుల తండా, కోటి 30 లక్షల జంగంరెడ్డిపల్లి బీటీ రోడ్ శంకుస్థాపనచేశారు. 87 లక్షల చెన్నయపల్లి వంతెన నిర్మాణం ,గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన,బతుకమ్మ చీరల పంపిణీ చేశారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు ఉప్పరి గోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, రామ్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,రమేష్ రెడ్డి,బంటు నరసప్ప,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ



మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికు లను పర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ మున్సిపల్ లోని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని .సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతుందన్నారు. కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయకుండా అబద్ధపు మాటలు మాట్లాడుతుందని .తక్షణమే జీతాలు పెంచి పర్మినెన్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ మేనేజర్ వెంకటేశ్వరరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షులు కే బాలరాజు ,టౌన్ ఉపాధ్యక్షులు పి విశ్వనాథం మాట్లాడుతూ కార్మికుల ఉసురు తగిలి టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవాలని డిమాండ్ చేశారు .ఇందులో రవీందర్ చంద్రశేఖర్ కేశవులు శంకర్ నరసమ్మ లక్ష్మమ్మ రాధ మ్మ ,వెంకటమ్మ ,తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభం

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం. సిసి రోడ్లు పాఠశాల అదనపు గదులను .జడ్చర్ల శాసన సభ్యులు లక్ష్మారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం పెద్దాయపల్లి చౌరస్తా వద్ద రజక సంఘం భవనానికి నాయి బ్రాహ్మణ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్ద రేవెల్లి పెద్దబావి తండా లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారికి డబల్ బెడ్ రూములు కళ్యాణ లక్ష్మి ప్రొజెటింగ్ కాపీలను వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే మళ్లీ వారికి ఇప్పిచ్చే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మన ప్రభాకర్ రెడ్డి జీసిసి చైర్మన్ వాలియ నాయక్ జెడ్పిటిసి జరుపుల కళ్యాణి ఎంపీపీ కమల లక్ష్మణ్ నాయక్ ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని జిల్లా కేంద్రం అప్పనపల్లి మున్సిపల్ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఫౌజియా భాను అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన జీకే మాస్టర్ షోటోకాన్ ఆల్ స్టైల్ ఓపెన్ కరాటే పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో హెచ్ఎం అభినందించారు. జీకే మాస్టర్ షోటోకాన్ పట్టణ ఉపాధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ కరాటే పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఎం.నందిని, వైష్ణవి, పి. నందిని, ఎస్. నందిని, తేజస్విని, సింధు ప్రథమ స్థానంలో బంగారు పతకాలు, ఈ హారిక, సంధ్య, సాయి కుమార్, బి. హారిక ద్వితీయ స్థానంలో రజత పతకాలు, బి. వనజ, ఎం. పూజిత కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా వైట్ బెల్ట్ విభాగంలో కె సింధు, ఆరెంజ్ బెల్ట్ విభాగంలో ఎస్. నందిని గ్రాండ్ ఛాంపియన్ షిప్‌లు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి '



మహబూబ్ నగర్ : భార్యాభర్తల బదిలీ పాయింట్లు దుర్వినియోగపరచిన గజిటెడ్ ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ సీనియర్ నాయకులు కిష్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం డిఈఓ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల జరిగిన గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల బదిలీలలో భార్యాభర్తలు ఒకే చోటికి వెళ్లడానికి ప్రభుత్వం బదిలీలలో పది పాయింట్లు కేటాయించగా అట్టిపాయిట్లను వాడుకొని జిల్లాలోని కొంతమంది ప్రధానోపాధ్యాయులు అక్రమంగా తమకు ఇష్టం వచ్చిన స్థానాలను వేయించుకున్నారని ఆరోపించారు. మరికొంతమంది 17శాతం హెచ్ఆర్ఏ ఉన్న ప్రాంతాలకు వచ్చారన్నారు.ఇది జీవో నెంబర్ 5 కు విరుద్ధమని, బదిలీ పాయింట్లను దుర్వినియోగ పరచడం వల్ల అర్హులైన ప్రధానో పాధ్యాయులు దూర ప్రాంతాలకు వెళ్లారని, స్పౌజ్ లేని ప్రధానోపాధ్యాయులు నష్టపోయారని తెలిపారు. విద్యాశాఖ అధికారి తక్షణమే అక్రమాలకు పాల్పడిన ప్రధాన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని, బదిలీని రద్దు చేయాలని, శాఖాపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కార్యదర్శులు క్రిస్టియనాయక్, శివరాజ్ గౌడ్, కనకమ్మ, సీసీ కుంట మండల ప్రధాన కార్యదర్శి జయంతి, భూత్పూర్ మండల ప్రధాన కార్యదర్శి కాదరయ్య, గండేడ్ మండల నాయకులు దస్తయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలి

రాజాపూర్ : జడ్చర్ల ఎమ్మెల్యేగా తిరిగి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ రైతుబంధు రాజాపూర్ మండల అధ్యక్షులు అన్నగల్ల నర్సింహులు చిన్నమ్మ, రాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అన్నగల్ల లక్ష్మమ్మ సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఈ ఎన్నికల్లో సైతం తిరిగి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని సోమవారం ఎన్నికల నగార మోగిన సందర్భంగా ఎన్నికల ఖర్చుల నిమిత్తం ముందుగా తాను ఐదువేల రూపాయలను విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ప్రజల మనిషిగా పేరుపొందిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు రాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అన్నగల్ల లక్ష్మమ్మ పేర్కొన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షురాలు సుశీల. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి మాజీ ఎంపీపీ ఏ నరసింహులు తోపాటు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో విజయదుంబి

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పట్టణంలోని స్వర్ణకార సంఘం హాల్లో ఆదివారం జరిగిన జీకే షోటోకాన్ ఆల్ స్టైల్ కరాటే చాంపియన్షిప్ పోటీల్లో కింగ్ షోటోకాన్ కరాటే దు ఇండియా చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు, గ్రాండ్ ఛాంపియన్ షిప్ల సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. సోమవారం కరెక్టె విద్యార్థులు అభినందించారు. ఫర్హాన్ అలీ, మేహ్విష్ ఖాన్ , మహమ్మద్ ఓవైజ్,, అమన్ ఖాన్, నవీన్ కుమార్, సుఫియా, ఓవైజ్ బంగారు పతకాలు, సాబేర్ పాషా , మరియా బేగం ,మహేష్, షరీఫ్ , తాహిద్, అమన్ అలీ వెండి పథకాలు సాధించినట్లు తెలిపారు. గ్రాండ్ ఛాంపియన్షిప్ లో నలుగురు విద్యార్థులు విజయదుంబి మోగించారని తెలిపారు. బ్రౌన్ బెల్ట్ క్యాటగిరిలో ఆమన్ ఖాన్ , గ్రాండ్ ఛాంపియన్‌షిప్ బ్లూ బెల్ట్ విభాగంలో నవీన్ కుమార్ గ్రాండ్ ఛాంపియన్షిప్, ఎల్లో బెల్ట్ విభాగంలో సుఫియాన్ గ్రాండ్ ఛాంపియన్షిప్, జూనియర్ కేటగిరి వైట్ బెల్ట్ విభాగంలో అవేజ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ అభినందించారు. అదేవిధంగా సాబీర్ పాషా ఫర్హాన్ అలీ మెహ్విష్ మహమ్మద్ ఓవైసీ విద్యార్థులు అల్ నూర్ స్కూల్ కి చెందిన విద్యార్థులు . ఈ గెలుపొందిన విద్యార్థులకు స్కూలు యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది

నాటికీ -నేటికీ ఊహించని ప్రగతి

- రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ
- కేసీఆర్ సహకారంతో మహానగరంగా జిల్లా కేంద్రం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాక ముందు నేటికీ మహబూబ్ నగర్ పట్టణం ఊహించని ప్రగతి సాధించిందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మహబూబ్ నగర్ ప్రగతి నివేదిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. హైదరాబాదును తలదన్నెలా మహబూబ్ నగర్ మహానగరంగా రూపుదిద్దుకున్నదని రాష్ట్ర హెూంశాఖ మంత్రి అన్నారు. గడచిన 9 సంవత్సరాలలో మహబూబ్ నగర్ జిల్లాలో చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టే విధంగా పుస్తక రూపంలో రూపొందించి ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఒక మంచి పుస్తకాన్ని విడుదల చేసిన అనుభూతి తనకు మిగిలిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ఏ పథకం వచ్చిన మహబూబ్‌నగర్ ను ఉదాహరణగా చెబుతార, గతంలో మహబూబ్ నగర్ నుండి ప్రజలు బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవించేవారని తెలిపారు. అలాంటిది ఇప్పుడు ఇక్కడికే తిరిగి వస్తున్నారని, ఎన్నోసార్లు ముఖ్యమంత్రి సైతం మన అభివృద్ధిని అభినందించారని తెలిపారు. మహబూబ్ నగర్ లో అభివృద్ధితో పాటు, పచ్చదనం పెరిగిందని, రోడ్డు కనెక్టివిటీ పెరిగిందని హైదరాబాద్ ను తలదన్నే విధంగా శిల్పారామం, మినీ ట్యాంక్ బండ్, రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి అయ్యాయని తెలిపారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో మహబూబ్ నగర్ ను సమస్యల నుండి బయటకు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేసామని తెలిపారు. ఇప్పుడు మహబూబ్ నగర్ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. మహబూబ్ నగర్ ముఖచిత్రాన్ని పుస్తక రూపంలో నాడు- నేడు భవిష్యత్తు కళ్ళకు కట్టే విధంగా పుస్తకాన్ని రూపొందించినట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం రేయింబవళ్ళు కష్టపడి పనిచేసినందునే ఇది సాధ్యమైందని తెలిపారు. ప్రతి ఒక్కరు నా తెలంగాణ అన్న భావనతో పనిచేసి చూపించారని, దీనివల్ల ఎంతో వేగంగా అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మానే శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ,జిల్లా ఎస్పీ కే. నరసింహ, మూఢ చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మున్సి పల్ చైర్మన్ కెసీ నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్,వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్కూల్ బస్సు బోల్తా

- స్కూల్ బస్సును డీకొట్టిన లారీ
- స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు
- ఆస్పత్రిలో విద్యార్థులను పరామర్శించిన పలు రాజకీయ పార్టీలు





నవ తెలంగాణ- మహబూబ్ నగర్ /జడ్చర్ల

40 మంది విద్యార్థులతో జడ్చర్ల నుండి మయూరి పార్క్ దగ్గర ఉన్న మౌంట్ బేసిక్ హై స్కూల్ చెందిన బస్సు రోడ్డు క్రాస్ చేస్తుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో బస్సు బోల్తా బోల్తా పడిన ఘటన జిల్లా కేంద్రానికి సమీపంలో జరిగింది. మహబూబ్ నగర్ రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు కథనం ప్రకారం ఉదయం 9 గంటల సమయంలో జడ్చర్ల నుండి మౌంట్ బేసిక్ హై స్కూల్ కి చెందిన స్కూల్ బస్సు విద్యార్థులతో రోడ్డు క్రాస్ చేస్తుండగా వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టిందని తెలిపారు. బస్సు డ్రైవర్ సడన్ లాక్ వేయడంతో బోల్తా పడిందని విద్యార్థులను అక్కడ స్థానికులు వెనువెంటని ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. విద్యార్థులకు దెబ్బలు కాస్త ఎక్కువగా తగిలిన అందరూ స్వల్ప గాయాలు అయినట్లు వారు తెలిపారు. ఆస్పత్రి యజమాన్యం చాలా వేగంగా పిల్లలకు వైద్యం అందించారన్నారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ఈ రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై చట్టప్రకారమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ స్కూల్ యజమాన్యం ఎక్కువమంది విద్యార్థులని బస్సులో తీసుకోవడం తప్పని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు స్కూలు యజమానియా నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ధర్నా చేశారు పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. పాఠశాల యజమాన్యం వెంకటయ్య మోహన్ రెడ్డి అక్కడే ఉండి పిల్లలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారు. వివరాలు సేకరించినందుకు రోడ్డు రవాణా శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు వేగంగా స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

పలువురు పరామర్శ

జడ్చర్ల : జడ్చర్ల మండలం లోని మౌంట్ బేసిల్ స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన వారిలో తన్మయి ,సంజయ్, కుమార్, రుత్విక్, వర్షిత, రిత్విక్ అప్పిత మరియు క్లాస్ టీచర్ స్వరానీ మరియు బస్సు క్లీనర్ లు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదానికి గురైన విద్యార్థులు అందరూ జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ కి చెందిన విద్యార్థులు కావడంతో కాలనీలో అందరూ విషయం తెలుసుకుని దిగ్భ్రాంతి చెందారు. గాయపడిన విద్యార్థులను ఎస్వీఎస్ హాస్పిటల్ లో మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ,జడ్చర్ల పుర చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ,కౌన్సిలర్లు బాదేపల్లి రంజిత్ బాబు నాయకులు వచ్చి పరామర్శించారు

మౌంట్ బసేల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న మౌంట్ బాసెల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. వారు మాట్లాడుతూ ఈరోజు ఉదయం 8 గంటలకు విద్యార్థులు వస్తున్న బస్సు బోల్తా పడిందని అన్నారు. డ్రైవర్ మరియు యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ విధంగా జరిగిందని వారు హెచ్చరించారు. పాఠశాల ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు.పోలీసులు వాళ్లను అరెస్టు చేసి జడ్చర్ల పోలీస్ స్టేషన్ తరలించారు .ప్రభుత్వం ఉదయం 9 తర్వాత పాఠశాల తెరిచి. సాయంత్రం 4.30 తర్వాత వదిలేయాలని ప్రభుత్వం చెప్పిన వినిపించుకోకుండా 8 గంటలకే ప్రారంభించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం చెప్పినా... కొన్ని పాఠశాలలు సమయపాలన పాటించడం లేదని వారు అన్నారు. అధికారులు స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకుడు నందు, రాము, అజయ్, పేరెంట్స్ పాల్గొన్నారు

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న అమాలీలకు ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం అడ్డాకుల మండలం కందూర్ గ్రామంలో హమాలీల జనరల్ బాడీ సమావేశం బాలయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి లు హాజరై ప్రసంగిస్తూ హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్ నెలకు 5000 రూపాయలు 50 సంవత్సరాలు దాటిన వారికి ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాట్యుటీ, సౌకర్యాలు కల్పించాలన్నారు. హమాలి సంఘం కార్యదర్శి చంద్రమౌళి, పాపన్న తిరుపతయ్య ఆశన్న మహేష్ మన్నెంకొండ శ్రీను పిల్లి బాలన్న తదితరులు పాల్గొన్నారు అనంతరం హమాలి సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను హమాలీ నాయకులకు అందజేశారు. .

గెలుపు బాధ్యత మీది... అభివృద్ధి మాది

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ- వనపర్తి

గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి బాధ్యత మాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మర్రికుంటలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు బండారు నగర్ లో రూ.14 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనం ప్రారంభించి అనంతరం క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు, గోపాల్ పేట, రేవల్లి మండలాల జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామానికి చెందిన 100 మంది నాయకులు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమార్ ,జిల్లా అధికార ప్రతినిధి బాబురావు ఆధ్వర్యంలో వనపర్తి క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ లో చేరిన నాయకులు కార్యకర్తలకు మంత్రి నిరంజన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక కొన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కాలువల నిర్మాణాలను పూర్తి చేసిందన్నారు. పాలనా వికేంద్రీకరణ కోసం జిల్లాలను ప్రకటించి, రోడ్లు ప్రభుత్వ కార్యాలయాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపట్టామన్నారు. దివ్యాంగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది అన్నారు. వారికి రూ.4016 ఫించను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. వెనుకబడిన తరగతుల నుండి దరఖాస్తు చేసుకున్న 86 మంది దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు 16 మందికి అందజేశామని "మీరంతా ఏకపక్ష తీర్పును ఇస్తే నేను సిపాయిలా పనిచేస్తా" అని మంత్రి వారినుద్దేశించి అన్నారు. సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు. ప్రతి గడపకు సంక్షేమం.. ప్రతి గల్లీలో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ప్రభుత్వ పథకం ను ప్రజల్లోకి వివరించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బి ఆర్ ఎస్ ను అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సంక్షేమ పథకం అమల్లో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే అర్హులు అయితే వారికి నేరుగా నగదు వారి ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పాత, కొత్త నాయకులు సమిష్టిగా పని చేయాలని మంత్రి కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడ్ కూసింది.. ముసుగు పడింది



నవతెలంగాణ - ఆత్మకూరు.

ఆత్మకూరు పట్టణంలో సోమవారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది, దీనితో రాష్ట్ర ఎన్నికల కోడ్ అమలు లోకి రావడంతో పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల ఎన్టీఆర్, ఇందిర గాంధీ, మరియు ప్రధాన వివిధ పార్టీ నాయకుల విగ్రహాలకు, మరియు పార్టీ జెండాలకు సంబంధిత అధికారులు ముసుగులు ధరించారు.

కాటం ప్రదీప్ గౌడ్ టికెట్ కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు పీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ కి టికెట్ రావాలని ఆకాంక్షిస్తూ ఆయా మండలాల్లోని యువత సీసీ కుంట మండలంలోని కురుమూర్తి దేవాలయంలో సోమవారం నాడు ప్రత్యేక పూజలు చేశారు.నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ అందరి అభిమానాన్ని ప్రదీప్ గౌడ్ పొందారని వెల్లడించారు.ఈ సందర్భంగా వేద పండితులు ప్రదీప్ పేరు మీదుగా అర్చన చేసి యువకులను దీవించారు.కార్యక్రమంలో ఆపార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కౌకుంట్ల మండల కో ఆర్డినేటర్ చంద్ర కాంత్,మదనాపురం మండల యూత్ నాయకులు రవీందర్ రెడ్డి, నాయిని రాము, జమాల్,అశోక్, అనిల్, లక్ష్మణ్, నజీర్, నాగన్న, అంజన్న పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థులకు ఘన సన్మానం



నవ తెలంగాణ- వీపనగండ్ల

ఇటీవల కానిస్టేబుల్ ఫలితాలలో ఎంపికైన మేకల శివ, ముంత ప్రదీప్, ఆవుల శ్రీకాంత్ అభ్యర్థులకు మండల కేంద్రంలో మాజీ మండల రైతుబంధు అద్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ , యాదవ సంఘం అధ్యక్షులు మధు గాని శివ, క్యాతం కురుమయ్య పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే గ్రామానికి చెందిన, యాదవ సామాజిక వర్గానికి చెందినవారు ముగ్గురు కావడం అభినందనీయమని వారు కొనియాడారు గ్రామంలో యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అవరోదించాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఎత్తం,, బాలస్వామి, శివ యాదవ్, బత్తుల యాదయ్య మదగం అంజి, బాలపీర్, వీరస్వామి, మధుగని వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా చేగువేరా జయంతి

నవతెలంగాణ- ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని కొంకణ్ వాని పల్లి గ్రామంలో సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు గేరెల్లా పోరాట యోధుడు చేగువేరా వర్ధంతి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర చేగువేరా చిత్రపటాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం .డి. ఖుతుబ్ మాట్లాడుతూ1929లో జన్మించిన చేగువేరా,తన తండ్రి బోధించిన విముక్తి పోరాటాలు, స్వాతంత్ర కోసం గొరిల్లా పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్, నాయకులు శ్రీను ,బలరాం, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలు సజావుగా నిర్వహించటానికి రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు సహకరించాలి : కలెక్టర్

వనపర్తి : ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన జారీ చేయబడిన నేటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన విడుదల రోజు నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని ఎన్నికల కమిషన్ జారీచేసిన నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు చేస్తామని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ జారీకానుందని, పదవ తేదీ వరకు నామినేషన్ స్వీకరణ,15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉండగా నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని డిసెంబర్ 5వ తేదీ వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తవుతాయని వివరించారు.ఎన్నికల ప్రకటన వెలబడిన 24 గంటల సమయంలో ప్రభుత్వ ఆస్తుల పైన, ఆవరణలో ఉండే అనధికారిక పోస్టర్లు ఫ్లెక్సీలు, జెండాలు గోడల పైన రాతలు వంటివి పూర్తిగా తొలగించబడతాయని వివరించారు. పొలిటికల్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ,ఆర్డిఓ పద్మావతి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 30 న అసెంబ్లీ ఎన్నికలు

• డిసెంబర్ 3న ఫలితాల వెల్లడి
• జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి
• మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ- వనపర్తి

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఐదు రాష్ట్రాల ఎన్నికల నియమావళి షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి నియోజకవర్గంలో సైతం ఎన్నికల షెడ్యూల్ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించి ఎనికల షెడ్యూల్ వివరించడంతో పాటు ఎన్నికల నియమావళిని వివరించారు. ఎలక్షన్ నోటిఫికేషన్ నవంబర్ 3న వెలువడుతుందని, నామినేషన్ దాఖలు చేసే చివరి తేదీ నవంబర్ 10 ఉంటుందన్నారు. నామినేషన్ స్క్రూటీని తేదీ నవంబర్ 13, నామినేషన్ విత్ డ్రా చేసుకునేందుకు చివరి తేదీ నవంబర్ 15 ఉంటుందన్నారు. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించి కౌంటింగ్ డిసెంబర్ 3న జరుగుతుందనీ షెడ్యూల్ వివరించారు. వనపర్తి జిల్లాలోని రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు అందరూ ఎన్నికల నియమావళి కోడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 265622 మంది ఓటర్లు ఉన్నారని, వనపర్తి నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేశామని తెలియజేశారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును స్వేచ్ఛగా సద్వినియోగించు కోవాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో బ్యానర్లు ఫ్లెక్సీలు తొలగించడం జరుగుతుందన్నారు.రాజకీయ నేతల విగ్రహాలకు మాస్కులు వేయడం అఫీషియల్ వెబ్సైట్లో నుండి రాజకీయపరమైన ఫోటోలను తీసివేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. వార్తలు ప్రచురించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని సరైన వార్తలు ప్రసారమయ్యేలా చూడాలని విలేకరులకు సూచించారు. ఎలక్షన్ కు సంబంధించిన ఓటుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్నా 'సి-విజిల్ ఆప్' ద్వారా సమస్యను తమ దృష్టికి తేవచ్చుని ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల పై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 24 గంటల హెల్ప్ లైన్లు 1950 అందుబాటులో ఉంచామని వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు రూ. 21వేలు ఇవ్వాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు
• రెండో రోజుకు చేరిన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా

నవతెలంగాణ- వనపర్తి

చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరికీ 21 వేల జీతాన్ని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు సోమవారం 2వ రోజు ధర్నా చేశారు. ఈ ధర్నా ను ఉద్దేశించి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగించారు. అక్టోబర్ 9న మున్సిపల్ కార్మిక సంఘం సిఐటి యు నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చేసే చర్చల్లో కార్మికుల సమస్యలు సానుకూలంగా స్పందించి, పరిష్కరించాలన్నారు. లేదంటే అక్టోబర్ 10 నుండి నిరవధిక సమ్మెలోకి పోతామని హెచ్చరించారు. మున్సిపల్ కాంట్రాక్టు- ఔట్సోర్సింగ్- ఎన్.ఎం.ఆర్ తదితర కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఐ ఆర్ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. వేతనం 21,000 /- ఇవ్వాలని తెలిపారు. కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికులకు అన్ని కార్మిక చట్టాలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం. రాజు , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ అధ్యక్షులు గడ్డం కురుమయ్య, సురేందర్ ,నాయకులు బాలు, శాంతయ్య, నరేష్, కృష్ణయ్య ,వెంకటమ్మ ,చిట్టెమ్మ, భగవంతు, లక్ష్మయ్య, నాగరాజు, కొండయ్య, కృష్ణయ్య, చంద్ పరమేశ్వర్ తదితరులు హాజరయ్యారు.





ఆత్మకూర్ : అమరచింత పట్టణంలో మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్మికులు సమ్మె దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులు మరనిస్తే25 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాజా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సేవలను కొనియాడారు. ఇటి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్మికుల నాయకులు హరికృష్ణ ,తిమ్మన్న, కార్మికులు నాగరాజు ,సునీత, కథలప్ప, రవీందర్, నాగమ్మ పాల్గొన్నారు.

లంచగొండి అధికారులను సస్పెండ్ చేయాలి

• కలెక్టర్‌కు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఫిర్యాదు



నవతెలంగాణ- వనపర్తి

లంచాలు తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను సస్పెండ్ చేసి జైల్లో పెట్టాలనీ, అలాగే కొన్ని లొసుగులు సృష్టించి నకిలీ లను సృష్టించి ఫైలు తయారు చేస్తున్న టౌన్ ప్లానింగ్ లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయాలని జిల్లా కలెక్టరుకు ప్రజావాణిలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ కొన్నాళ్లుగా రామ్ నగర్ కాలనీ నుండి రాజనగరం రోడ్డు వరకు ఇండస్ట్రియల్ ఏరియా గా ఉన్న దానిని ప్రజల అభ్యర్థన మేరకు తొలగించి నివాసయోగ్యం జోన్ గా మార్చే జీవో ను మంత్రిగారు తీసుకువచ్చారు. కానీ వనపర్తిలో కొందరు లైసెన్స్ సర్వేయర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు కలిపి ఆ జీవోను తూట్లు పొడిచేలా, ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారన్నారు. ఉదాహరణకు రాజనగరం రోడ్డు లోని 137/ లో మళ్లీ ఇండస్ట్రియల్ జోన్గా చూయించి నకిలీ రసీదులు సృష్టించి 25 లక్షల ఫైల్ ను లంచాలు తీసుకుని 12 లక్షలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించేలా కమర్షియల్ బిల్డింగ్ పర్మిషన్ తీసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి మోసాలు వనపర్తి లో చాలా జరుగుతున్నాయని, వాటి వల్ల ప్రభుత్వానికి నష్టం చేకూరుతుందని అది ప్రజలందరికీ భారం పడుతుందన్నారు. కాబట్టి కలెక్టర్, పై అధికారులు వీటిపై చర్య తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని పెరగేలా చూడాలని, వనపర్తి లో ఇచ్చిన పర్మిషన్ లను తిరిగి పరిశీలన చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేయడంతో పాటు తగిన సాక్షాదారులతో ప్రైవేట్ కేసు నమోదు చేస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి అరాచకాలను అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిలదీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు కురుమూర్తి, గంధం సుమన్, రమేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

• అధికారులను కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవాలకు సభలకు ఎన్నికల కమిషన్ ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగస్తులు ఎలక్షన్ కమిషన్ పరిధిలోకి వస్తున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. మొదటి 24 గంటలు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అనుమతి లేని వాల్ రైటింగ్స్, పోస్టర్స్ కటౌట్స్ వంటివి ఉంటే వెంటనే తొలగించి నివేదిక సమర్పించాలని కోరారు. ఇతర పబ్లిక్ ఆస్తులపై ఉండే అనుమతి లేని పోస్టర్లు కటౌట్లు పోస్టర్ల వంటివి వెంటనే తొలగించాలని ప్రభుత్వ శాఖ అధికారులను సూచించారు. మండల ప్రజా పరిషత్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దారులు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా 24 గంటల నివేదిక 48 గంటల నివేదిక 72 గంటల నివేదిక ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నివేదించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచి ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికి సెలవులు ఉండవని తెలియ జేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అనుమతి లేని పోస్టర్లు గోడల పై రాతలు క్యాలెండర్ల వంటివి తొలగించి 24 గంటల్లో జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక సమర్పించాలని ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన ఆర్.పి. యాక్ట్ కింద చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న104 ఉద్యోగుల నిరవధిక సమ్మె



వనపర్తి : తమ సమస్యల పరిష్కారం కోసం వనపర్తి జిల్లా కేంద్రం లోని మరి కుంటలో చేపట్టిన 104 ఉద్యోగుల నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. 14 ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు విజయ్ వర్ధన్ రాజు మద్దతు మాట్లాడారు. 104 ఉద్యోగుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో రంగాల కార్మికుల సమస్యలను కొంతవరకైనా పరిష్కరించిన పరిస్థితి ఉందన్నారు. అలాగే 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. . ఈ సమ్మె లో మణెమ్మ, ప్రశాంతి, శిరీష, రామకృష్ణ, సురేష్, సురేందర్ గౌడ్ నారాయణ, శీను, శ్రీనివాస్, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరామ్ వర్ధంతి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 17వ వర్ధంతిని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతిని జరుపుకున్నారు ఈ సందర్భంగా వనపర్తి అసెంబ్లీ ఇంచార్జ్ నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మనువాద పార్టీల ఆధిపత్యాన్ని అని చివెతను ఎదుర్కొని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించి అణగారిన కులాల సంఘటితం చేసేందుకు ఆయన ఎంతో కృషి చేశారు. దళిత స్త్రీ అయినటువంటి మాయావతిని ముఖ్యమంత్రిని చేసి భారతదేశంలో బహుజన రాజ్యాన్ని స్థాపించవచ్చునని ఆయన నిరూపించారు. ఆయన యొక్క ఆశయాల కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ స్ఫూర్తితో పని చేస్తున్నాడని తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని వనపర్తి నియోజకవర్గం లో నిలి జెండా ఎగురవేసి బహుజన రాజ్యానికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్గనైజింగ్ సెక్రటరీ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అసెంబ్లీ కార్యదర్శి అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టరుకు వినతి

వనపర్తి : వనపర్తి పట్టణంలో విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా దళిత విలేకరులకు దళిత బంధు, బీసీ విలేకరులకు బీసీ బందు ఇవ్వాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తి లో ప్రభుత్వం ద్వారా విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. ఇండ్ల స్థలాలు వనపర్తి లో విలేకరులకు ఇవ్వకుంటే నిరసనలు ధర్నాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ జ్యోతి రమణ బిజెపి ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, అరవింద్ రెడ్డి, డి నారాయణ పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ నందు సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాను సారం గాంధీ చౌక్ లో ముమ్మరంగా వాహనం తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్ సిబ్బంది పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ,హెల్మెట్ ధరించాలని ,వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని ,అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.

ప్రజావాణికి 13 ఫిర్యాదులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించినటువంటి పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 13 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి తెలిపారు ఫిర్యాదుదారుల సమస్యలను త్వరగా తిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు చట్ట పరిధిలోని ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు ఆరు భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు నాలుగు భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు మూడు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు.

సమస్యలతోనే డిగ్రీ చదువులు : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రము లోభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో సోమవారం డిగ్రీ కళాశాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ మాట్లాడుతూ. కాలేజీలో గదుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు, ముఖ్యంగా బీఏ,బీకాం విద్యార్థులకు గదుల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాలకు పైన గదులు కట్టిన మెట్లు వేయలేకపోవడంతో ఇబ్బంది ఏర్పడుతున్నారని కావున సంబంధిత అధికారులు స్పందించి కొరత తీర్చాలని కోరారు.అలాగే విద్యార్థులకు తాగునీటి ఇబ్బంది కూడా ఉన్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం సభ్యులు మణికంఠ ,గాయత్రీ ,చంద్రశేఖర్, అశోక్ ,అర్చన, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులందజేత



మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి అండగా నిలుస్తుందని ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో సోమవారం నాడు ఉదయం ఆయా గ్రామాల లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అధికారుల సమక్షంలో పంపిణి చేసి మాట్లాడారు. ఆడపడుచులకు పెళ్ళి చేసిన ఇంట్లో ఆనందాలు నింపాలనే ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్,రైతు బందు జిల్లా సభ్యులు రవీందర్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,సర్పంచ్ శివశంకర్,టికే శారదకృష్ణ,నాయకులు యాదగిరి ,వాసిరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి,అచ్యుత రెడ్డి ,రాజ్ కుమార్,దేశి వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

ఘనంగా నాగన్న జన్మదిన వేడుకలు

మదనాపురం : మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగన్న యాదవ్ జన్మదిన వేడుకలను మండల నాయకులు గ్రంథాలయం ఆవరణలో సోమవారం నాడు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఆయనను సత్కరించి, కేకును కట్ చేయించారు.అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు కురుమన్న, సీనియర్ నాయకులు గోపిస్వామి, మహదేవన్ గౌడ్, వెంకటేష్ యాదవ్, సత్యం యాదవ్,జ్ఞానేశ్వర్,టికే కృష్ణ, వెంకట్ స్వామి, బాలరాజు, నరసింహ గౌడ్, శివ నారాయణ,రాములు,వెంకట్రాములు, వెంకటన్న, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల పరిధిలోని సూర్యతండ గ్రామంలో సోమవారం 65 మంది గ్రామస్తులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, సత్తు భూపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, సర్పంచ్ బాలునాయక్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం

ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో రూ.4.75 కోట్లతో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పునుంతల మండల ప్రజల సహకారం, ఆశీర్వాదం ఉన్నందుకే ఆసుపత్రి నిర్మించుకున్నామని, అమ్రాబాద్ మండల కేంద్రానికి కూడా 30 పడకల ఆసుపత్రి మంజూరు అయ్యిందని, అదేవిధంగా లింగాల మండలానికి కూడా అప్ గ్రేడ్ అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

కందనూలు : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 210 వినతులను స్వీకరించారు. అందులో 170 దరఖాస్తులు ధరణివి కాగా 40 దరఖాస్తులు పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం వెంటనే చేయాలని సూచించారు. తహసిల్దార్లు ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ఆర్డీవోలు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్.ఐ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు, సిపిఓ భూపాల్ రెడ్డి డిటి బాలరాజ్, ఈడియం నరేష్, ఎస్ఐసి హర్షద్ అధికారులు పాల్గొన్నారు.

కందనూలు : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 06 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

తిమ్మాజిపేట : తిమ్మాజిపేటతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో దుకాణం దారులు యజమానులు తూనికలు కొలతల విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా తూనికలు కొలతల అధికారి అశోక్ రావు హెచ్చరించారు. మండల కేంద్రం తిమ్మాజిపేటలోని ఎరువుల దుకాణాలు కిరాణా దుకాణాలు తదితర షాపులను సోమవారం జిల్లా తూనికలు కొలతల సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. తూనికలు కొలతల శాఖ నుంచి పలు రకాల దుకాణం దారులు ఎప్పటికప్పుడు తూనికలు కొలతల విషయమై తమ కార్యాలయంలో సర్టిఫై చేసుకోవాలని ఆయన సూచించారు. తూనికలు కొలతల విషయంలో వినియోగదారుల నుండి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన తక్షణమే తాము స్పందిస్తామని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే గాక జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు తిమ్మాజిపేటలోని పలు దుకాణా యజమానులు నిబంధనలు ఉల్లంఘించారని ఒక్కొక్కరికి పదివేల చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా కాన్షిరామ్ వర్ధంతి

తెలకపల్లి : మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మన్యవర్ కాన్షిరామ్ 17వ వర్ధంతి వేడుకలను మండల బీఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగర్కర్నూల్ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బహుజనుల పక్షాన పోరాడిన ఏకైక గొప్ప నాయకుడు మన్యవర్ కాన్షిరామ్ అని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్యం సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అసెంబ్లీ మహిళా కన్వీనర్ సృజన, మండల అధ్యక్షులు ఆర్ కే శివశంకర్, బిఎస్పి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, బాలరాజ్,శివకుమార్, కాసిం, రామచందర్, పెద్దపల్లి రాము,రమేష్ టౌన్ అధ్యక్షులు గుగ్గిల రాజేష్,శ్రీకాంత్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులను అభివృద్ధి చేయడమే కేసీఆర్ లక్ష్యం

వంగూరు : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి చేయడమే కేసిఆర్ లక్ష్యమని సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం వంగూరు మండలంలోని రంగాపూర్ గ్రామంలో సింగిల్ విండో కార్యాలయ సొసైటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుండి 20 లక్షల వ్యయంతో, సొసైటీ నిధుల నుండి 10 లక్షల వ్యయంతో కాంపౌండ్ ను నిర్మించారు. నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో సింగిల్ విండో కార్యాలయం అద్దె భవనాలలో ఉండి నాన్న ఇబ్బందులు పడుతూ అద్దె ఇవ్వని సమయంలో యజమాన్యం తాళం వేసిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లేకుండా రైతులపట్ల శ్రద్ధ చూపి ఫర్టిలైజర్ సరపరా, మరియు రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో మద్దతు ధరతో సొసైటీ తీసుకోవడం వల్లన రైతులు ఆనందంతో ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఝాన్సీ ఎంపీపీ బీమ్మమ్మ వైస్ ఎంపీపీ సంధ్య జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీద్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాజీ అధ్యక్షులు గణేష్ రావు నరేందర్ రావు వైస్ చైర్మన్ బాలస్వామి లాలు యాదవ్ పుల్లయ్య ఆనంద్ రెడ్డి నరసింహారెడ్డి ఎల్లా గౌడ్ శ్రీపతిరావు భాస్కర్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి అంకు సురేందర్ చంద్రమౌళి జనార్ధన్ ఎంపీడీవో విజయభాస్కర్ సీఈవో విష్ణుమూర్తి నవీన్ రమేష్ సందీప్ తదితరులు ఉన్నారు.

బీదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది: ఎమ్మెల్యే

పెద్దకొత్తపల్లి : అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురి అయిన వారికి, అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ఒక వరం లాంటిదని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చంద్రకల్ గ్రామానికి చెందిన ఎండి జాఫర్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటుండగా విషయం తెలిసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వెంటనే స్పందించి 1,50,000/- రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి. సోమవారం ఎండి జాఫర్ కుమారుడు బాబాకు అందజేయడం అందజేశారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పదిర రమేష్ రెడ్డి , బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు స్వామి యాదవ్,బండి.రవి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానం

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన బెట్టరి వెంకటస్వామి(ఏ ఆర్)జక్కుల కృష్ణ ప్రసాద్ (సివిల్),తొండి రాముడు(టి ఎస్ ఎస్ పి)శ్రీకాంత్ రెడ్డి ,(సివిల్)కొల్లే రాము(ఎస్ ఎ ఆర్ సి పి ఎల్) ఎంపిక అయినందుకు వారిని, వారి తల్లిదండ్రులను స్థానిక సర్పంచ్ ఆ దేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ లు గౌరవంగా శాలువాలతో వాళ్ళతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరి లాగానే ప్రతి యువకుడు శ్రద్ధతో చదివి ఉద్యోగాలు సంపా దించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవడానికి కృషి చేయలని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని యువకులకు చూపించారు. కార్యక్రమానికి పెద్దకొత్తపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య , ప్రస్తుత పెద్దకొత్తపల్లి ఎంపిటిసి 1 శశికళ శివశంకర్ , వార్డు సభ్యులు గడ్డి గోపుల ఎల్లయ్య , రాగుల శ్రీనివాసరెడ్డి ,బెట్టరి నాగరాజు మరియు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు నేనున్నా.. వారి జోలికి వస్తే సహించేది లేదు: డా. నాగం జనార్ధన్ రెడ్డి

నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ కాంగ్రెస్ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ మంత్రి డా. నాగం జనార్దన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. నాగర్ కర్నూలులో తనను ఎదిరించే మగాడు లేడన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వ్యాఖ్యలను నాగం ఖండించారు. ఇటీవల టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన నాయకులు మర్రి వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఏదేమైనా కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దని.. ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



అమలులోకి ఎన్నికల కోడ్.. అధికార కార్యక్రమాలకు బ్రేక్

నవతెలంగాణ -కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వాహనకు ఎన్నికల సంఘం నగారా మోగించింది. దీంతో నేటి నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో అధికార కార్యక్రమాలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. సీఎం కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మరోసారి అవకాశం కల్పించారు. రెండు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించడంతో ఎమ్మెల్యేలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఆశ చూపి మరోసారి బీఆర్ఎస్ కు అండగా ఉండాలని కోరారు. నేటి నుంచి ఎమ్మెల్యేల అధికారిక పర్యటనలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. ఏ కార్యక్రమం చేపట్టాలని అధికారుల అనుమతితో చేయాల్సి ఉంటుంది. కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో పాటు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బిజెపి నేత తల్లోజు ఆచారి



ఎన్నికల బరిలో నిలవనున్నారు. మరి కొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం ఉంది. ఎన్నికలకు కేవలం 50 రోజుల గడువు మాత్రమే ఉండడంతో అన్ని పార్టీల నాయకులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీల నాయకులు ఎన్నికలలో సత్తా చాటేందుకు ఎత్తుకు పై ఎత్తు వేస్తూ ముందుకు సాగుతున్నారు.

-సంక్షేమ పథకాల అమలుకు బ్రేక్

ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో సంక్షేమ పథకాల అమలుకు ఒకసారి గా బ్రేక్ పడింది. ఇటీవల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు దళిత బంధు, గృహలక్ష్మి తదితర సంక్షేమ పథకాలు ఇస్తామంటూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు. సంక్షేమ పథకాల అమలుకు ఒక్కసారి ఆ బ్రేక్ పడడంతో పలువురు నిరాశ నిస్పృలకు గురవుతున్నారు. ముఖ్యంగా దళిత బంధు కోసం అనేకమంది యువకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరిగారు వారికి ఎన్నికల కోడ్ తో నిరాశ మిగిలింది.

అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో నల్లమల్ల సస్యశ్యామలం

- అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫైలాన్ ఆవిష్కరణ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గువ్వల బాలరాజు

నవతెలంగాణ అచ్చంపేట

అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో ఇక్కడి నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించే అచ్చంపేట ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఫైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎంతో ప్రయత్నం చేసి ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ సాధించామని గుర్తు చేశారు. శంకుస్థాపనకు ముఖ్యమంత్రి , మంత్రి కేటీఆర్ అచ్చంపేటకు రప్పించి వారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలనే తన కోరిక ఉన్నదని హరి అనివార్య కారణాల వల్ల వారు రాకపోవడంతో నేనే శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నానంటే నిజంగా చాలా తక్కువ మందికి అదృష్టం దక్కుతుందని ఆ అదృష్టం నాకు రావడం గొప్ప సంకేతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కష్టపడి సాధించినటువంటి ఈ ప్రాజెక్టు క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వమే తెలియపరిచిందనీ, ఇది ఎమ్మెల్యే కృషివల్లే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని ప్రభుత్వం తెలిపినట్లు



వివరించారు. ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించాలని సంకల్పంతో ప్రాజెక్టుల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అరుణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి శైలజ విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

- ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్

నవ తెలంగాణా - అచంపేట్ రూరల్

దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద పీటవేసి రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా ఆదుకుంటుంటే అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దివ్యాంగులకు అదనంగా నిధులు కేటా యిస్తు అక్కున చేర్చుకుంటూ మీకు నేనున్నానంటూ భరోసానిస్తు మా కుటుంబాలకు పెద్దదిక్కు అయ్యారని ఎన్పీఆర్డి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో వికలాంగులకు కమిటీ హాల్ కోసం 420 గజాలు భూమి ఇవ్వడమే కాక 20 లక్షల రూపాయలు



కమిటీ హాల్ నిర్మాణం కోసం ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలానికి వికలాంగుల కమిటీ హాల్ నిర్మాణానికి కోసం 10 లక్షల రూపాయలు కూడా మంజూరుతో పాటు నియోజకవర్గంలో 110 బ్యాటరీ సైకిల్స్ ఇచ్చి వికలాంగులకు పెద్దన్న లాక వెన్నంటి ఉండి మా బ్రతుకులసో వెలుగును నింపుతున్నారని అన్నారు. క్యాంపు కార్యాలయానికి వచ్చే వికలాంగులకు ప్రత్యేక ర్యాంపును ఏర్పాటు చేసినందులకు ధన్య వాదాలు తెలుపుతున్నామని అన్నారు. అచ్చంపేట పట్టణంలో అద్దె భవనంలో వున్న వికలాంగుల భవనానికి జిబిఆర్ ట్రస్ట్ చైర్ పర్సన్ గువ్వల అమల, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజా విష్ణువర్దన్ రెడ్డి ప్రతి నెలా 4 వేల రూపాయల చొప్పున గత 3 సంవత్సరాలుగా కరెంట్ బిల్లు, అద్దెలు చెల్లించి మాపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా అర్హులైన వికలాంగులకు గ్రూప్- 1 కోచింగ్ ఇప్పిస్తూ, ఎంతోమంది వికాలంగులకు ఉపాధి కల్పిస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు దివ్యాంగుల తరపున కృతజ్ఞలు తెలియజేస్తూ మా ఆశీర్వాదం ఎప్పటికీ ఆయనకే వుంటుందని అన్నారు.



విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ





నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్ఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ అధ్యక్షులు అఖిల్ ఆధ్వర్యంలో సోమవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రం, అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి. సయ్యద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్నటువంటి ఐదు వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్స్, ఫీజు రీఎంబర్స్మెంట్, హాస్టల్ కి సంబంధించి మిస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, పెంచిన మెస్ మరియు కాస్మెటిక్ ఛార్జీలు వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అ అనంతరం ఎమ్మెల్యే పిఎ శివకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్క ర్నూల్ జిల్లా కమిటీ సభ్యులు సుల్తాన్, అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు అఖిల్, అచ్చంపేట మండల అధ్యక్షులు అంజు, డివిజన్ కమిటీ నాయకులు మణికంఠ, మస్తాన్, సాయి, శివ , అచ్చంపేట గర్ల్స్ కమిటీ డివిజన్ నాయకులు భవాని, మౌనిక , శిరీష, ముస్కాన్, లక్ష్మి, కావేరి విద్యార్థులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్ ఈ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మేస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే అమలు చేయాలన్నారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ కాస్మోటిక్ చార్జర్ పెంచాలని అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలకు కేజీబీవీలకు సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు.పెండింగ్ లో ఉన్న 5177 కోట్ల రూపాయలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని వారన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని లేనియెడల కెసిఆర్ ను గద్ద దింపుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ అభినయ్, వినయ్, కృష్ణవంశీ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -కల్వకుర్తి

సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు. క్యాంపు కార్యాలయం ఎదుట దాదాపు



గంట పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

వంగూరు : వంగూరు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాల ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా 11వరోజు సోమవారం సమస్యలను పరిష్కరించాలని అంకురి ఈదమ్మ డిమాండ్ చేశారు కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు నాగమణి ఉపాధ్యక్షురాలు కలమ్మ కమిటీ సభ్యులు అలివేలు భారతమ్మ ఈశ్వరమ్మ అంజనమ్మ యాదమ్మ బుచ్చమ్మ చంద్రకళ లక్ష్మమ్మ సుజాత లక్ష్మమ్మ మండలంలోని వివిధ గ్రామాల్లో నీ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

యాదవ కమిటీ హాలు కీ భూమి పూజ

నవతెలంగాణ కందనూలు

. అఖిల భారత యాదవ మహాసభ...నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో యాదవ సంఘం... శ్రీశైల మల్లికార్జున గొర్రెల కాపరుల సంఘం భవన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న. నాగర్ కర్నూల్ జెడ్పీటీసీ శ్రీశైలం యాదవ్ నాగర్ కర్నూల్ లో 2.వ వార్డ్ గొల్ల గేరి లో యాదవ కమిటీ హాలు కీ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ యాదవ్, వార్డ్ కౌన్సిలర్ సుమలత గంగాధర్ , టౌన్ ప్రధాన కార్యదర్శి సాయిలు యాదవ్.. జిల్లా యువ నాయకుడు హరికృష్ణ ముదిరాజ్,.నాయకులు భాస్కర్ గౌడ్,కౌన్సిలర్ బచ్చన్న యాదవ్, నిరంజన్, ప్రసాద్, టౌన్ యూత్ యాదవ సంఘం అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, పాల్గొన్నారు.

బైరుకమ్మరి కులస్తుల సంక్షేమాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ పక్కలో గుడిసెలో ఉంటూ బైరుకమ్మరి పని, కులవృత్తి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారిని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డి.అరవింద్ చారిసోమవారం రోజున వారిని కలిసి మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డి.అరవింద్ చారి మాట్లాడుతూవారు 50 సంవత్సరాల నుండి అక్కడే ఉంటూ కులవృత్తి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఏ ప్రభుత్వం వచ్చినా వారి జీవనశైలి మారలేదన్నారు. 10 సంవత్సరాల ప్రజాప్రస్థానంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ నాయకునికి వీరి స్థితిగతులు కనిపించలేదా అని ప్రశ్నించారు, సీఎం కేసీఆర్ ఎలక్షన్లకు ముందు ఎలక్షన్ల తర్వాత ఖాళీ స్థలం ఉంటే అర్హులకు ఐదు లక్షలు ఇస్తామని, తర్వాత కొంతకాలానికి మూడు లక్షలు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు, వీరికి గృహలక్ష్మి పథకం కింద సహాయం చేయకపోగా, కులవృత్తి కింద ఒక లక్ష రూపాయలు ఇస్తామని అవి కూడా ఇవ్వలేదని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డి.అరవింద్ చారి మండిపడ్డారు, డబల్ బెడ్ రూమ్ లు ఇండ్లు కూడా ఇంతవరకు ఇవ్వలేదన్నారు,60 శాతం ఉన్న బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని వారికి సంక్షేమానికి దూరంగా ఉంచుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరుకమ్మరి కులస్తులు బాలు, ప్రకాష్, పవన్, రాములు, దీపక్, రమేష్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ దీక్ష మాజీ మంత్రి విరమింపు

నవతెలంగాణ -కల్వకుర్తి

టిఎస్పిఎస్సి లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, గ్రూప్ వన్ అభ్యర్థులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రెండు రోజులపాటు నిరుద్యోగ దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు బిజెపి నేత తల్లోజు ఆచారి, మాజీమంత్రి చిత్రంజందాస్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఓయూ జేఏసీ నాయకులు కల్వకుర్తి ఆంజనేయులు తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రశ్న పత్రాలు లీకేజీ అయ్యాయని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ వన్ పరీక్షలు రెండుసార్లు రద్దు కావడం వల్ల నిరుద్యోగ యువత సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకొని నష్టపోయారని వారికి ప్రభుత్వం లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అన్ని విషయాలలో వైఫల్యం చెందిందని అన్నారు. దీక్షలలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్, జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, బీఎస్పీ నాయకుడు కానుగుల జంగయ్య, సత్యం, లింగం, మొగులయ్య అనంత రాములు, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా పై పోలీస్ ల నిఘా

నవ తెలంగాణ- వంగూరు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియాలో వాట్సప్ ఫేస్బుక్ ట్విట్టర్ లో అసభ్యకరమైన ,వ్యక్తిగత పోస్టులు చేయకూడదని ఎస్సై కురుమూర్తి సూచించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర వ్యక్తులను గానీ, పార్టీ లను గానీ రెచ్చగొట్టే విధంగా గానీ, కించపరిచే విధంగా గానీ, అవమాన పరిచే విధంగా గానీ పోస్టులు పెట్టి తద్వారా రెండు గ్రూప్ ల మధ్య వైషమ్యాలు సృష్టించడానికి ప్రయత్నించిన ఎడల అట్టి వ్యక్తుల పైన కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం ఖఠీనమైన చర్యలు తీసుకోబడును.. కావున గ్రూప్ అడ్మిన్ లు అందరూ మీమీ గ్రూప్లలోని సభ్యుల గురించి తెలుసుకొని వుండవలెను. పై విధమైన చర్యలకు ఎవరైనా పాల్పడే అవకాశం ఉంటే అట్టి వారిని గ్రూప్ నుంచి తీసివేయాలని లేని యెడల వాళ్ళు చేసే చర్యలకు అడ్మిన్ లు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.

దళిత బంధు లో జరిగిన అక్రమాలపై ఆందోళన

నవతెలంగాణ- కల్వకుర్తి



దళిత బందు పథకంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు పథకం అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే వర్తింప చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి అందాల్సిన ఈ పథకం అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల స్వార్థం వల్ల పక్కదారి పట్టిందని అన్నారు. అర్హులైన వారికి దళిత బంధు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, నాని యాదవ్, బాలరాజు, అంజి యాదవ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి మండలం అభివృద్ధిలో..

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రభుత్వం విద్యా అవకాశాలను కల్పిస్తే అభివృద్ధి అనేది తనంతట తానే చెందుతుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నో ఏండ్ల కల అయిన పెద్దకొత్తపల్లి మండలానికి జూనియర్ కళాశాలను మంజూరు చేయించానని ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలలో అడ్మిషన్లు జరిగాయని ఆయన అన్నారు.పెద్దకొత్తపల్లి మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందని , మండలం నుంచినేషనల్ హైవే 167 పనులు జరుగుతున్నాయని పెద్దకొత్తపల్లి మండలానికి హైవే వచ్చిందని అన్నారు.గతంలో స్కూల్ కి వచ్చినప్పుడు జూనియర్ కళాశాల మంజూరు చేయిస్తానని మాట ఇచ్చాను. మాట ప్రకారం 40 ఏండ్ల లో ఎవరు పట్టించుకోలేదని తాను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ కళాశాలను మంజూరు చేయించి రుజువు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సింగార వెంకటయ్య, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి భాగ్యమ్మ కురుమయ్య కృష్ణవేణి రాములు ఎంపీటీసీలుబెట్టరి రేణుక నాగరాజు, ప్రతాపరెడ్డి, రామచంద్రయ, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, యువ నాయకులు వంశీ గౌడ్, రమేష్ రెడ్డి, ఏదురుపల్లి కాశన్న, బి నాగరాజు, సోమిశెట్టి రాజశేఖర్ శెట్టి, గుంటి శేఖర్, అధికారులు ఇంటర్ విద్య నోడల్ అధికారి వెంకటరమణ, జిల్లా కలెక్టర్ అధికారి నరసింహులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో బాగం కావాలి

నవ తెలంగాణ- కందనూలు

వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో కొల్లాపూర్ పీజీ మెడికల్ సోషల్ వర్కర్స్ చదువుతున్న విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్ ఇంటర్న్షిప్ పూర్తయిన విద్యార్థులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఇంటర్న్షిప్ సర్టిఫికెట్లను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ ఛైర్మెన్ డా కె సుధాకర్ లాల్ అందించారు.ఈ సదర్బంగా ఆయన మాట్లాడుతూ... రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ క్యాంపులు లాంటి కార్యక్రమాల అమలు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆరోగ్య మహిళ, పాలేటివ్ సెంటర్, క్యాన్సర్ స్క్రీనింగ్, యువ క్లినిక్ లాంటి కార్యక్రమాలలో పాలుపంచుకుని 45 రోజుల ఇంటర్న్షిప్ పూర్తి చేసిన విద్యార్థులను అభినందించారు. సమాజ సేవలో బాగం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరి సి.రమేష్ రెడ్డి, యూత్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



జోగులాంబగద్వాల : ప్రజా వాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (76) దరఖాస్తులు రాగా, ఆసరా పెన్షన్ కి సంబంధించి 6 దరఖాస్తులు, భూ సమస్యలు, తదితర సమస్యలకు సంబంధించి 70 దరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీసీ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభం



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సోమవారం డబుల్ బెడ్‌రూమ్, మల్టీపర్పస్ కమిటీ హాల్, నూతన బస్టాండ్, ఇంటిగ్రేడ్ మార్కెట్, ప్రభుత్వ జూనియర్ బాలికల కాలేజీలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. మెడి కల్ కాలేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఇండ్ల , గృహలక్ష్మిపట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ధరూర్ మండలంలోని రేవులపల్లి నిర్వాసితులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. మైనార్టీ సంక్షేమంలో భాగంలో మైనార్టీ సోదరీమణులకు కుట్టు మిషన్ల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందిం చడమే తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం లక్ష్యం అన్నారు. నేడు ఎన్నికల నోటిఫికేషన్లు రావడంతో కొంత మందికి అందించడం జరిగింది మిగిలిన వారం దరికీ కూడా వారికి లబ్ధిదా రులకు త్వరలోనే అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, ఎవరూ కూడా అపోహ పడవద్దు అన్నది తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయ కుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ని తనను మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ బీఎస్ కేశవ్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశం



గట్టు : మండలంకేంద్రంలోని మండల అధ్యక్షుల గృహం వద్ద ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సోమవారం గట్టు మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 11వ తేదీన ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరుగు తుంద న్నారు. బోయిలగూడెం నుంచి ఈ ప్రచారం ప్రారంభ మవుతుందని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని గట్టు మండలంలో ఇంటింటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబూ రమన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, యూత్ మండల అధ్యక్షుడు సంతోష్, నాయకులు, కార్యకర్తలు , యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని ధర్నా



ఆలంపూర్ : రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని లింగన వాయి గ్రామ కెనరా బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న మాట్లాడుతూ కెనరా బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి రుణ మాఫీ అయినట్టు మెసేజ్ వచ్చింది కానీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలే దన్నారు.ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించి రెండు నెలలు గడుస్తున్న రైతుల ఖాతాలో నగదు జామ కాలేదని, ఇటు బ్యాంకు అధికారులు, అటు వ్యవ సాయ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పడం లేదని విమ ర్శిం చారు. 2018లో క్రాప్ రుణాలకు సంబంధించిన ఖాతా నెంబర్లు మారడం వల్ల డబ్బులు జమ కాలేదని ఎన్నిసార్లు అధికారులను కలిసిన ఫలితం లేకుండా పోయిందని, మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన రుణమాఫీ డబ్బులు రైతులకు అందడం లేదని విమర్శించారు. తక్షణం కెనరా బ్యాంక్ పరిధిలో రైతులకు రుణమాఫీ డబ్బులను బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమా ండ్ చేశారు. అనం తరం బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్నతిప్పన, సైదావలి, మునిస్వామి, రామకృష్ణ, సుధాకర్, ఎల్ఐసీ మద్దిలేటి,కడుకుంట్ల మద్దిలేటి, హుస్సేన్పిర,ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆరగిద్దలో పల్లె దవాఖాన ప్రారంభం



గట్టు : మండలంలోని అరగిద్ద గ్రామంలో పల్లె దవఖానాను, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్ గౌడ, గట్టు మండల ఎంపీపీ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ మేకల సుమతి, పీఎసీఎస్ అధ్యక్షులు క్యామ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యాన్ని క్షేత్రస్థాయిలో అందించాలనే లక్ష్యంతో ఈ పల్లె దవాఖానాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రతి సంవత్సరం దసరా కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,మాచర్ల సర్పంచ్ సిద్ధి రామప్ప, ఎంపీటీసీ లక్ష్మీ జయన్న, బస్వరాజ్, ఏఎన్ఎమ్ రేష్మ, నాయకులు హనుమన్న, హనుమంతు, గోపాల్, గడ్డం బసన్న, పురుషోత్తం రెడ్డి ,మాల నర్సింహులు, కావిలి నర్సింహులు, కుమ్మరి నర్సింహులు, వార్డ్ మెంబెర్స్ గూడుసబ్, హనుమంతు, రాముడు, చిన్న వీరన్న, యూత్ సభ్యులు జీ వీరేష్ కుమార్ ,వీరేషబాబు, రఫీ, మైబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నవంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రకటన విలువరించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారని 10వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోవచ్చునని 13న స్క్రూట్నీ జరుగుతుందని ,15న విత్డ్రా చేసుకోవచ్చని తెలి పారు. నవంబర్ 30న ఎన్నికలు జరుగు తాయని,డిసెంబర్ 3న ఫలితాలు వెలువడడంతో డిసెంబర్ 5న ఎన్నికలు సమాప్తం అవుతాయన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 4,89,945 మంది కాగా 18-19 యువ ఓటర్లు 21,711 సీనియర్ సిటిజన్లో 3,617 కాగా పిడబ్ల్యూ డి ఓట్లు 9914 ఉన్నాయన్నారు. పీడబ్ల్యూడీ వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసామని, జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అభ్యర్థులు ముందుగా ప్రకటనలు ఇస్తే ఎం సీ ఎం సీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంద న్నారు. ఓటర్లు ముందస్తుగా వారి ఓటును ఆన్లైన్లో చెక్ చేసుకోవాలన్నారు. ఓటును ఎలాంటి ప్రలో భాలకు లోను కాకుండా వారికి ఇష్టం వచ్చినవారికి ఓటు వేయా లన్నారు. జిలాలో ఎలాంటి సంఘటనలు జరుగ కుండా సజావుగా నిర్వహించించేందుకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ ఉన్నారు.



సమస్యల పరిష్కారాన్ని కృషి : ఎస్పీ

జోగులాంబ గద్వాల : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ను జిల్లా ఎస్పీ కె.సృజన ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 9 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ బాధి తుల సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదులలో బెది రింపులకు సంభందించి కొన్ని ఫిర్యా దులు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు ,కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్ధిక మోసాలు ,భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను ఎస్పీ గారు పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐలను ఎస్పీ ఆదేశించారు.



మన ఊరు.. మనబడి పాఠశాల ప్రారంభం



గట్టు : మండలంలోని చాగదొణ గ్రామంలో మన ఊరు - మనబడి పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ విజయకుమార్ గ్రంథాలయ చైర్మన్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎక్కడలేని విధంగా చాగదాన గ్రామంలోని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో గ్రామంలోని మన ఊరు.. మన బడి మంజూరుకావడంతో పనులు పూర్తి చేయించామనిఅన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్య మంత్రి విద్యకు రాష్ట్రంలోని ఎన్నో గురుకుల పాఠశాలలు, క్రీడా ప్రారంభాలు అంతేకాకుండా పాఠశాలకు ఆట వస్తువులు మంజూరు చేశారన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని కూడా అభివృద్ధి చేసే విధంగా సహకరిస్తానని అన్నారు. వారితోపాటు ఎంఈఓ కొండారెడ్డి, వైస్ ఎంపీపీ మేకల సుమతి, రామాంజనేయులు ఎంపీడీవో చెన్నయ్య, వివిధ గ్రామ సర్పంచులు , ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి కృషి : జెడ్పీ చైర్ పర్సన్

గట్టు : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి , జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. తిరగబడదాం.. తరిమికోడదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గంగిమన్ దొడ్డి, పెంచికలపాడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి , జెడ్పీ చైర్ పర్సన్ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు చేసిన అక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,తెలంగాణలోనూ వస్తున్నాం - ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఈ ప్రాంత నాయకులకు అభివృద్ధి, సంక్షేమం గుర్తుకు వస్తుందని, సంక్షేమ పథకాలు పార్టీ నాయకులకు, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు సున్నం అనే రీతిలో పరిపాలన గద్వాల ప్రాంతంలో జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు తను పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి.. అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,అమరావాయి కృష్ణారెడ్డి,లత్తిపురం,మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గట్టు ధనలక్ష్మి కృష్ణమూర్తి, సత్యనారాయణ,మాచర్ల లక్ష్మణ్,గట్టు గౌస్, మా భాషా,గంగిమన్ దొడ్డి తుమ్మలబావి నరసింహులు, సంతోష్, ఎం. నరసింహులు, రాములు, నాగేష్,పెంచికలపాడ్ ఎంపీటీసీ దర్శన్‌రెడ్డి, వడ్ల వీరేష్ ఆచారి, మహానంది రెడ్డి, మాజీ సర్పంచ్ షేక్షావలీ, మాల నరసింహులు, గాండ్ల రాఘ, తెలుగు నరసింహ, నవీన్ కుమార్ రెడ్డి, బల్గేర బజారన్న, ఇందువాసి వసంత్, గురుపద, రమేష్, ఆలూరు రవి, ఆంజనేయులు, పాల్వాయి భాస్కర్ రెడ్డి ,ఇమ్మానుయేల్, కుమార్‌రెడ్డి, అయ్యప్ప, రామకృష్ణ, జనార్దన్, ఈశ్వర్, రాములు, బిల్డర్ రామకృష్ణ, దౌల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



గట్టు : మండలంలోని అంతంపల్లి, తారపురం, చాగదొణ, నల్లగట్టు తండా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు 300 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ, గట్టు మా భాషా, అల్వాల రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ గౌడ్,కోతులగిద్ద మాజీ సర్పంచ్ రంగన్న, కర్రెప్ప, జంగిలప్ప, తిమోతి, శాంసన్,గుండన్న,జగదీష్, అంతంపల్లి ఆంజనేయులు, నాగరాజు, హన్మంతు, నగేష్, శేషంపల్లి గోవింద్, నరసింహ, దుబ్బన్న, వీరన్న, నాగరాజు, ఉరుకుంద, రంగస్వామి, గోవింద్, తదితరులు ఉన్నారు.

నడిగడ్డలో బహుజన జెండా ఎగరేద్దాం

• ప్రజా చైతన్య యాత్రలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : నడిగడ్డలో బహుజన జెండా ఎగురవేద్దాం అని ప్రజా చైతన్య యాత్రలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొనసాగించిన ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో బహుజనులకు ఆత్మగౌరవం లేనందుకే నడిగడ్డ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి వేదికగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదవర్గాల తరపున పోరాటం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నడిగడ్డ ప్రాం తంలో ప్రజలను చైతన్యం చేయడానికి, గత పాలకుల నిర్లక్ష్యంతో అడుగ డుగునా అన్యాయానికి గురై ముఖ్యంగా ఆత్మగౌరవం లేకుండా బంగ్లాల కింద అణచబడ్డ జాతులను మేల్కొల్పడానికి ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 70 సంవత్సరాల నుంచి ఒకే కుటుంబానికి అధికారం ఇచ్చిన కానీ బంగ్లా పాలకులు ఏమాత్రం కూడా గద్వాల ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని, వచ్చే ఎన్నికల్లో బంగ్లా కుటుంబాన్ని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గద్వాలలో మీ కుటుంబ పాలన నాటి నుంచి నేటి వరకు ఏం అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో ఓటుతో ప్రజలే బంగ్లా పాలకులకు తగిన బుద్ధి చెబుతారన్నారు. నడిగడ్డ మార్పు కోసం నడిగడ్డ ప్రజల ఆకాంక్ష కోసం, విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా బరిలో నిలబడి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరవేసేందుకు నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు ఆయా గ్రామాల, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటు

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్ పర్సన్ సరిత



ధరూర్ : అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి , జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. సోమవారం గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె గ్రామంలో తిరగబడదాం తరిమికోడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ హాజరై గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు చేసిన అవినీతిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని నాయకులు ప్రభుత్వం ప్రభుత్వ భూములను కబ్జా చేసిన నాయకులకు ఓట్లు వేస్తారా.. పేదలకు స్థలాలు, భూముల పట్టాలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారో ఆలోచించుకోవాల్సిన అవసరం ప్రతి ఒకరిపై ఉందన్నారు.. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలతో ఏడాదికి 40 వేల కోట్ల లిక్కర్ తాగిస్తూ, అవే పైసలతో రైతు బంధు తదితర స్కీమ్‌లు ఇస్తున్నారని ఆరోపించారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారు.. అలాగే 6 గ్యారంటీలను కుడా కచ్చితంగా అమలు చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, నందిన్నె ఎంపీటీసీ గీత, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గట్టు కృష్ణమూర్తి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, మహానంది రెడ్డి, తిమ్మారెడ్డి, గువ్వలదిన్నె గ్రామ నాయకులు గుడిసె గోవింద్, మున్నెప్ప, ఆనంద్, నాగరాజు నాయుడు, రవి నాయుడు, జంగిలప్ప, వెంకటప్ప, జనార్దన్, తిమ్మప్ప, సుధాకర్, గుండప్ప, పూజారి రంగప్ప, మల్లేష్, ఆనంద్ గౌడ్, ఆంజనేయులు, శేషాద్రి, సూరి, రామన్ గౌడ్, డబ్బా రాములు, యర్సన్ దొడ్డి గోవింద్, ఇమ్మానుయేల్, జనార్దన్, గోవింద్ రెడ్డి, గుంతబాయి శ్రీను, పద్మారెడ్డి, పాపిరెడ్డి, తాటికుంట సర్పంచ్ ఆంజనేయులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, మోహిన్, రామకృష్ణ, జమ్మిచేడు రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాంకు ఘన నివాళి



ఉండవల్లి : బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో కాన్షీరాం వర్ధంతి వేడుకలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కేశవరావు కార్యకర్తలు, వేడుకలు ఘనంగా నిర్వహించారు. 74 వ వర్ధంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే ఆయన ఆశయాలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు శేఖరు, మద్దిలేటి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ధరూర్ : ధరూర్ మండలం, నెట్టెంపాడు గ్రామానికి చెందిన బొరింగు తాయప్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ తాలూకా కోఆర్డీనేటర్ సరితా తిరుపతయ్య బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరి వెంబడి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీ దేవి చంద్ర శేఖర్ రెడ్డి,పాత పాలెం శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, ఆనంద్ గౌడ్ , శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ, రవి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.



రాజేష్‌కు సన్మానం

ధరూరు : ధరూర్‌లోని ఎస్సీ కాలనీ వెంక టన్న శాంతమ్మల కుమారుడు రాజేష్ సివిల్స్ కానిస్టేబుల్ జాబ్‌కు ఎంపికైనందున గ్రామ పెద్దలు సన్మానించారు. డీవై రామన్న మాట్లాడుతూఇలాంటివి ఇంకా ఎన్నో సాధిం చాలన్నారు. యువతకు మన మందరం అండగా నిలబడాలని అన్నారు. డీవై రామన్న, పెద్దలు, ఎంపీ టీసీ దౌలన్న డివై లక్ష్మన్న డివై సత్తన్న ,జేమేష మేకల నరసింహులు , నాగన్న, ఆనందం వాచీల గోవిందు గజ్జిపాంటన్న ఆదాం డీవై యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.



బీటీరోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన



ఊట్కూర్ : మండలంలోని మక్తల్ - నారాయణపేట బీటీ రోడ్డు ప్రధాన రహదారి మరమ్మతుల పనులకు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.మండలంలోని మల్లేపల్లి నాగి రెడ్డిపల్లి గ్రామాలలో సీసీరోడ్ నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ , ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి , మల్లెపల్లి సర్పంచ్ మాణిక్యమ్మ, నాగిరెడ్డిపల్లి, గ్రామ సర్పంచ్ స్వాతి , గోవింద్ గౌడ్ ,మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి , ఆయా గ్రామాల బీఆర్ఎస్ గ్రా మాల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు ఆయా గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ల త్రైమాసిక తనిఖీ



నారాయణపేటటౌన్ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గో డౌన్‌ను సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ (ఈవీఎం) గోడౌన్ పరిసరాలను, సీసీ కెమెరాలు, విద్యుత్, భద్రత, ఫైర్ సెక్యూరిటీ తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం అధికారులు పొలిటికల్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మోగిన ఎన్నికల నగారా..

- జిల్లాలో అమల్లోకి ఎన్నికల కోడ్



నారాయణపేటటౌన్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ ,నిబంధనలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విలేకరుల సమావేశంలో వివరించారు. నారాయణపేట జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3న నోటిఫికేషన్ విడుదల అవుతుందని కలెక్టర్ అన్నా రు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 10. 13న స్క్రూట్నీ నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15. నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3న కౌంటింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 1950 నెంబర్, కంట్రోల్ రూమ్, ఎన్జీఆర్ఎస్ ,సి- విజిల్ కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. క్వాలిటీ రెస్పాన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న పొలిటికల్ ఫంక్షనరీ ల ఫోటో లను 24 గంటల్లోగా, ప్రభుత్వ స్థలాలు స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను, గోడలపై రాతలను 48 గంటల లోగా తొలగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల ప్రవర్త నియమావళిని ప్రభావంతంగా అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎస్ ఎస్ టి , వి ఎస్ టి, ఎంసీఎంసీ టీంలను ఇప్పటికే క్రియాశీలకం చేశామన్నారు. అలా చేయని పక్షంలో బాధ్యులపై ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని ప్రజలు మీడియా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు గుండెకాయ లాంటివనీ అన్నారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తమవంతు సహకారం అందిస్తున్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్ని కల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసు లు తప్పవని తద్వారా భవిష్యత్‌లో వారికి ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. మంగళవారం నుంచి జిల్లాలో చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో 554 పోలింగ్ బూత్ లు ఉన్నావని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరు కూడా తప్పుడు ఫేక్ మెసేజ్ లను ఫార్వర్డ్ చేయవద్దని కలెక్టర్, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఫేక్ మెసేజ్ లను ఎవరైనా ఫార్వర్డ్ చేస్తే సంబంధిత వ్యక్తులపైన కాకుండా అడ్మిన్ పై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంకుమిత్తల్, జిల్లా పౌర సంబంధాల అధికారిరషీద్, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు



నారాయణపేటటౌన్: జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 8 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఎన్. .వెంకటేశ్వర్లు తెలిపారు. బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ , ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే శనివారం సర్కిల్ ఆఫీస్ కౌన్సిలింగ్ సెంటర్లలో కౌన్సిలింగ్ ఇవ్వాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందేవిధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

ఎస్సీ 57 ఉపకులాలకు దళితబంధు ఇవ్వాలి

- ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారా కొండయ్య



మరికల్ : ఎస్సీ 57 ఉపకులాలకు దళిత బంధు పథకం కేటాయించాలని ఉమ్మడి జిల్లా ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులు నారా కొండయ్య అన్నారు. సోమవారం ఎస్సీ 57 ఉపకులాల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మ్మడి జిల్లా ఎస్సీ 57 ఉపకులాల అధ్యక్షులు నారా కొండయ్య మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రానికి ఒకే వర్గానికి మంజూరైన 45 మందికి వచ్చిన దళిత బంధు పథకంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మాదాసి కురువ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి మల్లేష్ మాట్లాడుతూ ఎస్సీ 57 కులాల సంఘాల వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం కింద రూ. 10 లక్షలు మంజూరు చేయాలని , మూడు ఎకరాల భూమి ఇవ్వాలి, మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికేట్ తహసీల్దార్ నుంచే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మరికల్ మండల కేంద్రానికి ఓకే వర్గానికి మంజూరైన దళిత బంధు పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ 57 కులాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ఎస్సీ 57 ఉపకులాల ఎస్సీల వారికి నేటికీ ఇండ్లు లేక నాన్న అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ 57 ఉప కులాల వారికి ప్రతి ఒక కులానికి 20 మంది చొప్పున దళిత బంధు పథకం కింద రూ.15 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు లోగోట్టుగా మరికల్ మండల కేంద్రంలో ఒకే వర్గానికి చెందిన 45మందికి దళిత బంధు పథకం కింద రాయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దళిత బంధు పథకం ఉపకులాల వారికి ప్రతి కుటుంబానికి అందే విధంగా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఎంక్వయిరీ చేసి దళిత బంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ 57 ఉప కులాలలో నిరుద్యోగులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ఉపకులాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. లేనియెడల ఎస్సీ 57 కులాల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సునీతకు అందజేశారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ గోవర్ధన్ పూలమాలవేసి ఎస్సీలోని 57 కులాలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఎస్సీ 57 ఉపాధ్యక్షులు మాదాసి కురువ రాచాల భీమరాజు, చిత్తనురు ఆశప్ప, కృష్ణ చైతన్య, ఎలిగేళ్ల రామలింగప్ప, చిన్న రాములు, ఆంజనేయులు ,ఎస్సీ 57 కులాలు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు రేవతి శ్రీనివాసులు, సంఘం నాయకులు మధు ,రామకృష్ణ, శ్రీనివాసులు, వెంకటేశ్, భాస్కర్, వెంకటప్ప, సురేష్ ,హనుమంతు, మొగులయ్య, వెంకటయ్య దేవప్ప , కురుమన్న రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : జిల్లాలో కంసాన్ పల్లి, మరికల్, కొల్లంపల్లి, లింగంపల్లి, పిడ్డెంపల్లి గత్ప తదితర గ్రామాల్లో తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని, ప్రభుత్వాల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగు చేసు కుంటున్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలప్ప, శివకుమార్, నరసిం హులు,మల్లేష్, గోవింద్,ఖాసీం, శ్రీనివాస్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ఊట్కూర్ : మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో మండలంలోని పెద్ద పొర్ల గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన దాదాపు 60 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , పెద్దపొర్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రూ.97.49 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



జోగులాంబ గద్వాల : గద్వాల పట్టణంలో ఈ రోజు రూ.97.49 కోట్లతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్, నూతన ఆర్టీసీ బస్టాండ్, ఇంటిగ్రేట్ మార్కెట్ యార్డ్ భవనం, మహిళా జూనియర్ కళాశాల భవనం, సఖీ కేంద్రం నూతన భవన నిర్మాణం వంటి అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కూడా హర్షిస్తున్నారని తెలిపారు.కోడ్ పడుతుందనే ఉద్దేశంతో ప్రజలకు అందుబాటులోకి రావడానికి పలు అభివృద్ధి, శంకుస్థాపన పనులను ప్రారంభం చేయడం జరిగిందన్నారు. అయితే గత మూడు పర్యాయాలుగా గద్వాల ప్రజలు డీకే అరుణకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఏమాత్రం అభివృద్ధి చేయకుండా రాజకీయాలు చేస్తూ తన ఆస్తులను పెంచుకోవడానికి ప్రయత్నం చేశారు కానీ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ఆరోపణలు చేసినప్పుడు కాస్త తెలివి ఉపయోగించాలని హితవు పలికారు. టూరిస్ట్ నేతకు రాజకీయ అనుభవం ఉంటే సరిపోదు కాస్త విషయ పరిజ్ఞానం కూడా పెంచుకుంటే బాగుంటుందని చురకలాంటించారు. గద్వాల ప్రజల చిరకాల స్వప్నమైన మెడికల్ కళాశాల నా హయాంలో సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభించాలని లక్ష్యంతో రూ.183 కోట్లతో మెడికల్ కళాశాల భవనానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. డీకే అరుణ మూడుసార్లు ఎమ్మెల్యేగా వున్నా బస్టాండ్ అభివృద్ధికి నోచుకోలేదు కాబట్టే మేము అభివృద్ధి చేశామన్నారు. మహిళా ఎమ్మెల్యే గా ఉండికూడా మహిళా జూనియర్ కాలేజీ నిర్మాణం చేయలేని మహిళా నాయకురాలంటూ విమర్శించ్చారు. ప్రభుత్వం భూములు తీసుకోని మేము అధికారికంగా పట్టాలు ఇచ్చాం మీలాగా మేము మోసం చేయలేదని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే మేము ఇండ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందని స్వంత నిర్ణయాలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొన్న నాయకులు మీరు ఇసుక దందా, మట్టి దందాలు, అవినీతి అక్రమాలు చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో తిరస్కరించారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు డిపాజిట్ రాకుండా తగిన గుణపాఠం చెప్తారన్నారు. గద్వాల అభివృద్ధి పై పూర్తి ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ , జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి , కౌన్సిలర్ నాగిరెడ్డి, నరహరి గౌడు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు , రమేష్ నాయుడు, సత్యా రెడ్డి, చక్రధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, గద్వాల తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్నికల నియమావళి పాటించాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ - కందనూలు

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఐదు రాష్ట్రాల ఎన్నికల నియమావళి షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలు లోని 3 నియోజకవర్గాలలో సైతం ఎన్నికల షెడ్యూల్ వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించి ఎనికల షెడ్యూల్ వివరించడంతో పాటు ఎన్నికల నియమావళిని వివరించారు. ఎలక్షన్ నోటిఫికేషన్ నవంబర్ 3న వెలువడుతుందని, నామినేషన్ దాఖలు చేసే చివరి తేదీ నవంబర్ 10 ఉంటుందన్నారు. నామినేషన్ స్క్రూటీని తేదీ నవంబర్ 13, నామినేషన్ విత్ డ్రా చేసుకునేందుకు చివరి తేదీ నవంబర్ 15 ఉంటుందన్నారు. నవంబర్ 30 ఎన్నికలు నిర్వహించి కౌంటింగ్ డిసెంబర్ 3న జరుగుతుందనీ షెడ్యూల్ వివరించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు అందరూ ఎన్నికల నియమావళి కోడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. జిల్లాలో 6,87,592 మంది ఓటర్లు ఉన్నారని, నాగర్ కర్నూలు జిల్లాలో 793 ఉన్నాయన్నారు. 3 నియోజకవర్గాల్లో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేశామని తెలియజేశారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును స్వేచ్ఛగా సద్వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో బ్యానర్లు ఫ్లెక్సీలు తొలగించడం జరుగుతుందని, రాజకీయ నేతల విగ్రహాలకు మాస్కులు వేయడం అఫీషియల్ వెబ్సైట్లో నుండి రాజకీయపరమైన ఫోటోలను తీసివేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. వార్తలు ప్రచురించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని సరైన వార్తలు ప్రసారమయ్యేలా చూడాలని విలేకరులకు సూచించారు. ఎలక్షన్ కు సంబంధించిన ఓటుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్నా సిసి-విజిల్ ఆప్‌లి ద్వారా సమస్యను తమ దృష్టికి తేవచ్చని ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల పై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 24 గంటల హెల్ప్ లైన్లు 1950 అందుబాటులో ఉంచామని వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ఎన్నికల్లో నూతనంగా రెండు కొత్త మార్పులు వచ్చాయని, దివ్యాంగులు, సీనియర్ సిటిజనులకు తమ ఓటును ఇంటి నుండి వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పత్రాలు పొందే ఆయా కేంద్రంలో అప్పటికప్పుడే ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే మనోహర్, అడిషనల్ కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డిపిఆర్ఓ సీతారం, నాగర్ కర్నూలు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

శివలింగాల ప్రతిష్టాపనకు రూ.27,116 ల విరాళం



మదనాపురం : కొత్తకోట మండలంలోని కానాయపల్లె స్టేజి దగ్గర ఉన్న కోటి లింగేశ్వర ఆలయంలో కోటి శివలింగాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నిర్వహకులు తెలిపారు.మదనాపురం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ,మాజీ ఎంపీటీసీ జక్కుల అనురాధ నాగన్నయాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజల అనంతరం శివలింగాల ఏర్పాటుకు రూ.27,116లను అందజేశారు. ఆ దంపతులు మాట్లాడుతూ కోటి శివ లింగాల ప్రతిష్టాపనలో తాము పాల్గొనడం ఎంతో అదృష్టమన్నారు.

వనపర్తి జిల్లా పీపీలను సన్మానించిన ఎస్పీ రక్షితమూర్తి

వనపర్తిరూరల్ : ఇటీవల వనపర్తి జిల్లా కోర్టులకు సంబంధించిన ప్రభుత్వం నియమించిన పీపీలను వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి అభినందించారు. సోమవారం సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన దక్షి చంద్రశేఖరరావు కొత్తగా వచ్చినటువంటి పీపీలయినటువంటి గోపాల్ రెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాలయ్య యాదవ్ ,అడిషనల్ సీనియర్ సివిల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో పాటు రవిందర్ అసిస్టెంట్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరంగా బాధ్యతలకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అండగా ఉండే వారి తరపున వాదనలు వినిపించాలని అన్నారు అనంతరం సీనియర్ పీపీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కోర్టులలో పీపీలు కేసులను సత్వర పరిష్కారం న్యాయ సహాయం అందించడంలో ముందుంటాయని పేర్కొన్నారు.





అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో సోమవారము ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభోత్సవాలు నిర్వహించారు. 13వ వార్డులో రూ.27 లక్షలతో కమ్యూనిటీ భవనం, రూ.25 లక్షలతో షి టాయిలెట్స్ ప్రారంభోత్సవం, 12వ వార్డ్ లో రూ.25 లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, 15వ వార్డులో రూ.20 లక్షలతో కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం,16వ వార్డులో రూ.4 లక్షలతో బీసీ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం, 20వ వార్డులో రూ.15 లక్షలతో వీధి వ్యాపారుల విక్రయ కేంద్రం ప్రారంభోత్సవం, 9వ వార్డులో రూ. 25 లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణం శంకుస్థాపన నిర్మించిన రూ.45 లక్షలతో 3బస్ షెల్టర్ల ప్రారంభోత్సవం, అంబేద్కర్ చౌరస్తా నుండి వీర సావర్కర్ చౌరస్తా వరకు సెంట్రల్ లైటింగ్ రూ.30 క్షలతో పనులు ప్రారంభోత్సవం, 5వ వార్డులో రూ35 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనం ప్రారంభం



నర్వ : నర్వ మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు సమీపంలో నిర్మించిన నూతన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను సోమవారం స్థానిక ఎంపీపీ జయరాములు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణం మధ్యలో నిలిచిపోయి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని అనతి కాలంలో పూర్తిచేసి ప్రారంభించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి,గ్రామ సర్పంచ్ పెద్దింటి సంధ్య, గ్రామ పెద్దలు దండు అయ్యప్ప,మారెప్ప,శరణ్, పి ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయ కులు వెంకటేశ్వర్ రావు,డి శంకర్, వెంకటయ్య,గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్

ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ నుంచి ధన్వాడ వరకు గల బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. బిజ్వార్ నుంచి ధన్వాడ వరకు వేసిన బీటీరోడ్డు మరమ్మతుల పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. కాంట్రాక్టర్ రహదారి మరమ్మత్తుల నిమిత్తమై రహదారిపై కంకర వేసి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాతపల్లి నుంచి బిజ్వార్ రోడ్డుపై గత నెలలో కేవలం పావు కిలోమీటర్ మేరా తారు వేసి వదిలేశారని వాపోయారు.దాదాపు నాలుగు నెలలుగా రహదారిపై కంకర వేసి వదిలేయడంతో ప్రయాణికులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ద్విచక్రవాహనదారులు, ఆటోలు, తదితర వాహ నాలకు ఈ రోడ్డు ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ రహదారికి మరమ్మతులు చేపట్టి తార్‌రోడ్డు వేసి ప్రయా ణికుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి 24 గంటలకు, 48, 72 గంటల నిబంధనలు అమలు

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి 24 గంటలకు, 48, 72 గంటల నిబంధనలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఎన్నికల ప్రవర్తనా నియమావళి, వెంటనే చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలియన్ టీం, వీడియో వివింగ్ టీం, సీజింగ్ టీం, చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసి పకడ్బందీగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ నివేదిక పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మధ్యాహ్నం నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 24, 48, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యకు ప్రారంభించినట్లు తెలిపారు. పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం, మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల సన్నద్ధత, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ సువిధ యాప్ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.